## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 209 శనివారం, మార్చి 01, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




# సూపర్ 6కు పెద్దపీట

రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేశారు. సూపర్ సిక్స్ పథకాలకు అగ్రతాంబూలం ఇచ్చారు. వాటి పరిధిలోకి వచ్చే అన్నింటికీ ఎక్కువ నిధులు కేటాయించారు. ప్రధానంగా రైతులు, మహిళలు, పేద వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా కూటమి సర్కారు ముందుకెళ్తోంది.

## తొలిసారి రూ.3 లక్షల కోట్లు దాటిన వార్షిక బడ్జెట్

- తల్లికి వందనం స్కీమ్ కు రూ.9,407 కోట్లు
- మత్స్యకారులకు రూ.20 వేల సాయం..
- దీపం పథకం కింద నిధుల కేటాయింపు
- అన్ని వర్గాలకూ కేటాయింపులు
- వచ్చే విద్యా సంవత్సరంలో 'తల్లికి వందనం'
- 20 లక్షల మంది పిల్లలకు లబ్ధి
- మత్స్యకార భరోసా కింద అందిస్తున్న సాయం
- రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంపు
- నగరంలో 3,500 కుటుంబాలకు ప్రయోజనం
- విశాఖకు ఒకటి కేటాయించే అవకాశం
- ఐటీ రాయితీలకు రూ.300 కోట్లు

ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ లో కూటమి సర్కారు సంక్షేమానికి పెద్దపీట వేసింది. సూపర్ సిక్స్ హామీలు, అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించింది. ఈ కారణంగా వార్షిక బడ్జెట్ తొలిసారి రూ.3 లక్షల కోట్లు దాటిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీని నిలబెట్టుకునేందుకు బడ్జెట్ లో రూ.6300 కోట్లు కేటాయించారు. ఇక, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా సాయపడేందుకు ఉద్దేశించిన తల్లికి వందనం పథకం కోసం బడ్జెట్ లో రూ.9,407 కోట్లు కేటాయిస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదనలు చేశారు. ఈ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రభుత్వం సాయం అందించనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే ఈ పథకంలో భాగంగా విద్యార్థుల తల్లుల ఖాతాలలో ఏటా రూ.15 వేలు ప్రభుత్వం జమచేయనుంది. రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ఆరోగ్య బీమా సదుపాయం కల్పించేందుకు మంత్రి పయ్యావుల కేశవ్ ఈ బడ్జెట్ లో కేటాయింపులు జరిపారు. ప్రతీ కుటుంబానికి

(మిగతా 2వ పేజీలో)



### కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు

- ఏపీ బడ్జెట్ ప్రకటించిన ఆర్థికమంత్రి పయ్యావుల
- అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం
- సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ రూపొందించామన్న చంద్రబాబు
- గ్రూపులు కడితే ఊరుకునేది లేదంటూ ఎమ్మెల్యేలకు వార్నింగ్



### అసెంబ్లీ నుంచి వైసీపీ డ్రాప్ అవుట్

బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల సెటైర్

## బద్రీనాథ్: భారీగా విరిగిపడ్డ మంచుచరియలు.. చిక్కుకున్న కార్మికులు



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో హిమపాతం భారీ బీభత్సం సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా భారీగా మంచుకురుస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం చమోలి-బద్రినాథ్ జాతీయ రహదారిపై భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో మంచులో 57మంది రోడ్డు నిర్మాణ కార్మికులు కూరుకుపోయారు. మంచు చరియలు విరిగిపడడంతో అప్రమత్తమైన సహాయకబృందాలు 10 మంది కార్మికులను రక్షించాయి. సమాచారమందుకున్న పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మిగిలిన కార్మికుల కోసం

(మిగతా 2వ పేజీలో)



## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి

- పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న ముఖ్యమంత్రి
- కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయని హామీ
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి

## సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోంది: ఉత్తమ్ కుమార్ విమర్శ

- సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్న మంత్రి
- బీజేపీ పాలనలో అన్ని విధాలుగా దేశంలో అణిచివేత కొనసాగుతోందని వ్యాఖ్య
- ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బీజేపీ పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణిచివేత కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని ఆయన అన్నారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలోనే తాము ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. అయితే, వాటిని ప్రచారం చేసుకోవడంలో వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో ఈ ఏడాది తెలంగాణలోనే ఎక్కువ ధాన్యం పండించినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.



# బడ్జెట్‌లో సూపర్6కు పెద్దపీట

కార్పొరేట్ వైద్యం అందించేందుకు రూ.25 లక్షల బీమా సదుపాయం వర్తింపజేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు బడ్జెట్ లో కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. మరమగ్గాలపై ఆధారపడే చేనేత కుటుంబాలకు 500 యూనిట్లు, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించేందుకు దీపం 2.0 పథకం కింద నిధుల కేటాయింపు జరిపామని మంత్రి పయ్యావుల కేశవ్ సభలో పేర్కొన్నారు.

ఏపీ అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించామని తెలిపారు. వరిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా పరిగణిస్తున్నామని, ఆ పంటలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో వృద్ధిరేటు 22.86 శాతంగా నమోదయిందని తెలిపారు. రాయితీపై విత్తన పంపిణీ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేస్తున్నామని చెప్పారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 120 కోట్ల విత్తన రాయితీలను తమ ప్రభుత్వంలో చెల్లించామని చెప్పారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అచ్చెన్న చెప్పారు. ఎరువుల నిర్వహణకు రూ. 40 కోట్లు కేటాయించామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ. 61 కోట్లు... వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ. 139 కోట్లు కేటాయించామని చెప్పారు. డ్రోన్ల రాయితీకి రూ. 80 కోట్లు కేటాయించామని అచ్చెన్నాయుడు తెలిపారు. 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. విత్తన రాయితీకి రూ. 240 కోట్లు... వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 219 కోట్లు... అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ. 9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ. 1,023 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. ఉద్యానవన శాఖకు రూ. 930 కోట్లు, సహకార శాఖకు రూ. 239 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ. 300 కోట్లు, పట్టు పరిశ్రమ అభివృద్ధికి రూ. 92 కోట్లు, 2 లక్షల టన్నుల ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు రూ. 40 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ. 1,112 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి రూ. 12,773



కోట్లు, మత్స్యరంగం అభివృద్ధికి రూ. 540 కోట్లు, ఎన్టీఆర్ జలసిరి కోసం రూ. 50 కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించామని తెలిపారు. వరిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా పరిగణిస్తున్నామని, ఆ పంటలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో వృద్ధిరేటు 22.86 శాతంగా నమోదయిందని తెలిపారు. రాయితీపై విత్తన పంపిణీ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేస్తున్నామని చెప్పారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 120 కోట్ల విత్తన రాయితీలను తమ ప్రభుత్వంలో చెల్లించామని చెప్పారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అచ్చెన్న చెప్పారు. ఎరువుల నిర్వహణకు రూ. 40 కోట్లు కేటాయించామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ. 61 కోట్లు... వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ. 139 కోట్లు కేటాయించామని చెప్పారు.

## అసెంబ్లీ నుంచి వైసీపీ డ్రాప్‌అవుట్

### బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల సెటైర్



అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో వైసీపీ డ్రాప్ అవుట్ అయిందని, ప్రజా జీవితం నుంచి ఆ పార్టీ నేతలు డ్రాప్ అవుట్ అయ్యే రోజు ఎంతో దూరంలో లేదని మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సెటైర్ వేశారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా స్కూళ్లలో విద్యార్థుల డ్రాప్ అవుట్ గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పాలనలో విద్యార్థులు మాత్రమే కాదు రాష్ట్రంలో ఇంకా చాలా డ్రాప్ అవుట్లు జరిగాయని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. జగన్ సర్కారు నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిన పద్ధతిని, అభివృద్ధిలో తిరోగమనాన్ని సభలో వివరించారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే క్రమంలో కూటమి సర్కారు చేపట్టిన కార్యక్రమాలను సభ్యులకు తెలిపారు.

**అనేక రంగాల్లో డ్రాప్ అవుట్స్..**

ఏపీ నుంచి పరిశ్రమలు డ్రాప్ అవుట్, రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుట్, పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్, ఎన్నికల్లో ఓటమితో సభలో నుంచి వైసీపీ నేతలు డ్రాప్ అవుట్ అయ్యారని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. బడ్జెట్ ప్రసంగం చదువుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పేర్లను పయ్యావుల ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో పలు సందర్భాలలో వారు చేసిన వ్యాఖ్యలను, చేస్తున్న పనులను ఈ సందర్భంగా సభకు తెలియజేశారు.

**చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది..**

గత ప్రభుత్వం భారీ మొత్తంలో అప్పులతో పాటు పెద్ద మొత్తంలో చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందంటూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యంగ్యం ప్రదర్శించారు. చెత్త పన్నుకు సంబంధించి గతంలో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. చెత్తపై పన్ను వేసి ప్రజలపై భారం పెంచిన గత ప్రభుత్వం.. 83 లక్షల టన్నుల చెత్తను తొలగించకుండానే వెళ్లిపోయిందని మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు.

# కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు

**ఏపీ బడ్జెట్ ప్రకటించిన ఆర్థికమంత్రి పయ్యావుల**

**అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం**

**సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ రూపొందించామన్న చంద్రబాబు**

**గ్రూపులు కడితే ఊరుకునేది లేదంటూ ఎమ్మెల్యేలకు వార్నింగ్**

బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కు రూపకల్పన చేశామని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ బడ్జెట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని తేల్చి చెప్పారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.



రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు. 2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

## రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఎక్కువ, తక్కువ అనే తారతమ్యాలు లేవని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

## బద్రీనాథ్: భారీగా విరిగిపడ్డ మంచుచరియలు.. చిక్కుకున్న కార్మికులు

గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ గాలింపు చర్యల్లో ఎస్‌డీఆర్ఎఫ్,ఎన్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. మంచు చరియలు కింద రోడ్డు నిర్మాణ కార్మికులు చిక్కుకున్నట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఎక్స్ వేదికగా ధృవీకరించారు. మంచు చరియల కింద చిక్కుకున్న కార్మికులు సురక్షితంగా బయట పడాలని ప్రార్థించారు. చమోలి జిల్లా మనా గ్రామ సమీపంలో బోర్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ (బ్రో) చేపడుతున్న నిర్మాణ పనులలో చాలా మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకున్నారనే విచారకరమైన సమాచారం అందింది. నిర్మాణ కార్మికులను రక్షించేందుకు ఐటీబీపీ, బ్రో రెస్క్యూ బృందాలతో పాటు ఇతర రెస్క్యూ టీమ్‌లు సహాయక చర్యలను నిర్వహిస్తున్నాయి. కార్మికులందరూ సురక్షితంగా ఉండాలని నేను ఆ దేవుణ్ని ప్రార్థిస్తున్నట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు.




జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం న్యూస్



## ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో సైన్స్ డే ఘనంగా వేడుకలు



జన సముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి): హుజురాబాద్ లోని ఆల్ ఫోర్స్ జీనియస్ స్కూల్లో జరిగిన సైన్స్ డే సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత అయిన డాక్టర్ నరేందర్ రెడ్డి ఈ విధంగా మాట్లాడారు. మా పాఠశాలలో జాతీయ శాస్త్ర దినోత్సవాన్ని ఉత్సాహపూర్వకంగా నిర్వహించాం. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు అతిథులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలోశాస్త్రాన్ని అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ గారి గొప్ప కృషిని స్మరించుకుంటూ, ఆయన చేసిన రామన్ ఎఫెక్ట్ గురించి వివరించబడింది. విశేషాంశాలు:విద్యార్థుల శాస్త్ర ప్రదర్శనలు: వివిధ ప్రయోగాలు, మోడల్స్, మరియు ఇన్నొవేషన్ ప్రాజెక్ట్‌లతో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.క్విజ్ మరియు పోటీలు: శాస్త్రాన్ని ప్రోత్సహించేలా క్విజ్, ఎస్సే రైటింగ్, మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ప్రత్యేక గౌరవం: విద్యార్థుల శాస్త్ర పరిశోధనలను మెచ్చుకుని ఉత్తమ ప్రాజెక్ట్‌లను ఎంపిక చేసి గౌరవించారు."ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా దృష్టిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి. శాస్త్రం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడం విద్యార్థుల ముఖ్య బాధ్యత" అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు నిర్వాహకులందరికీ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## ఘనంగా టైలర్స్ డే



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 హుజూర్నగర్ నియోజకవర్గం కుట్టు మిషన్ కనిపెట్టి లక్షలాది మందికి జీవన ఉపాధి కల్పించిన నిర్మాత విలియమ్స్ హెూవే గారిని స్మరించుకుంటూ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 28 టైలర్స్‌డే గా జరుపుకుంటారు అందులో భాగంగా పట్టణ టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నాము జండా ఆవిష్కరణ శ్రీనివాస్ చేసినారు ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాజీ ఉల్లా మాట్లా డుతూ టైలర్స్ కి ఇల్లు స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని మరియు 50 సంవత్సరాలు దాటిన టైలర్స్ అందరికీ పెన్షన్ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసినారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు రామారావు సతీష్ శ్రీరాములు డేవిడ్ సత్యనారాయణ పి వెంకటేశ్వర్లు శ్రీనివాస్ కాటయ్య జానీ రామకృష్ణ నరసింహారావు రాము రంజి సాగర కృష్ణ సీతయ్య తదితరులు పాల్గొన్నారు



# డిఐఇవో కు ఘనంగా వీడ్కోలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

ప్రభుత్వ జూనియర్ కళాశాల గుడిహత్నూర్ ప్రిన్సిపాల్, మరియు ఆదిలాబాదు జిల్లా మాధ్యమిక విద్యాధికారి గా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందుతున్న చింతావార్ రవీందర్ కుమార్ ని శుక్రవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల గుడిహత్నూర్ లో వారికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాథోడ్ శ్రావణ్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ, పదోన్నతి, బదిలీ అనివార్యమన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న జిల్లా మాధ్యమిక విద్యాధికారికి పూలమాల వేసి మెమెంటో ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షులు జాదవ్ గణేష్ కుమార్, జిల్లా డిఇసి సభ్యులు బి.ధన్ రాజ్, డి. శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లుబి.భగవాండ్లు, సూర్య ప్రకాష్, పి.మారుతి, సునీల్ ,కేశవులు, గుడిహత్నూర్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆటల పోటీలు ప్రారంభించిన ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

శుక్రవారం రోజున బజార్హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో నవ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఆటల పోటీలను ఎంపీ శ గోడం నగేష్ ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో ఎదుగుతున్నటువంటి పిల్లలకు ఎంతో ఆరోగ్యాన్ని క్రమశిక్షణని అలవరుస్తాయని క్రీడల ద్వారా శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని తద్వారా రానున్న రోజుల్లో మరింత గొప్పగా ఏర్పాటు చేసేందుకై తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు. సభ్యులు అలాగే నవజ్యోతి టీం సభ్యులు మాజీ జెడ్పిటిసిలు తాటిపల్లి రాజు కొత్త శంకర్ బిజెపి మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ మేకల వెంకన్న మరియు అలాగే ముఖ్య నాయకులు ,అలుక గణేష్, ఎట్టం రాములు, నానం రమణ, సూది నందు, చెట్ల సుగకుదేవ్ చంద్రకాంత్, బోండ్ల వెంకటస్వామి, మండలంలోని పలు ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1, 2 తేదీలలో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను

**1వ తేదీ రాత్రి నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.28) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో మార్చి 1, 2 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను,ఈ సందర్భంగా 1వ తేదీన రాత్రి నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు.శుక్రవారం రోజున పిల్లాయిపల్లి గ్రామంలో క్లాసులను,బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రము పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పేరుకపోయినా సమస్యలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సాగు,తాగునీరు,ప్రాజెక్టులు,కాలువలు,మూసీ జల కాలుష్యం,బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ తో పాటు ఇతర ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు కల్పించాలని,భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ,పిజీ,ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని మార్చి నెల మొత్తం జిల్లా వ్యాప్తంగా పోరుబాట పేరుతో ఉద్యమాలు చేపట్టబోతున్నామని తెలియజేశారు.ఈ ఉద్యమాల గురించి పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న రాజకీయ క్లాసులలో చర్చిస్తామని అన్నారు.ఈ క్లాసులను మార్చి 1న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య,మార్చి 2వ తేదీన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ లు బోధిస్తారని ఈ క్లాసుల సందర్భం పురస్కరించుకొని మార్చి 1వ తేదీన రాత్రి 7 గంటలకు పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ



బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తో పాటు రాష్ట్ర,జిల్లా,మండల నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని ఈ బహిరంగ సభలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి,పగిళ్ల మల్లారెడ్డి,అశోక్, బాతుక బిక్షపతి,కాగు నర్సింహ,కంజర్ల అశోక్,గ్రామ ప్రజలు రంగయ్య,యాదయ్య,భూపాల్ రెడ్డి,బాబు, నర్సింహ, యాదయ్య,ఎల్లయ్య,సత్తయ్య,మల్లయ్య,కిష్టయ్య,నర్సమ్మ,బాలమ్మ,నాగమణి,మనోహర తదితరులు పాల్గొన్నారు.

# వేల కుటుంబాల్లో ఆనందాల్ని నింపుతున్న 'డా? స్పందన'

**- కాన్పులకు కేరాఫ్ అడస్ గా 'జీవన్ హాస్పిటల్'**

**- బాలరాముడి ప్రతిష్ట రోజునే 14 మందికి పురుడు**

**- తల్లీ, బిడ్డల ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న వైద్యురాలు**




జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 28 (భద్రాచలం): కడుపులో నలుసు పడిన నాటి నుంచి నవ మాసాలు మోసి అమ్మ పునర్జన్మనెత్తుతూ బిడ్డకు జన్మనిస్తుంది. పొత్తిళ్లలో పసికందును చూసి ప్రసవవేదనను మరిచిపోతుంది. కానీ కడుపులో పడిన నలుసు మొదలు కాన్పు అయ్యే వరకు ఆ తల్లీ బిడ్డలను ఎప్పటికప్పుడు బిడ్డ ఎదుగుదలతో పాటు తల్లి ఆరోగ్యాన్ని సైతం కంటికి రెప్పలా కాపాడి ఆ మహిళకు అమ్మతనాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం 'కాన్పు' చేసే వైద్యులు అని అని చెప్పవచ్చు. సరిగ్గా ఈ కోవకే చెందుతారు భద్రాచలానికి చెందిన 'జీవన్ హాస్పిటల్' వైద్యురాలు, ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణురాలు డా?స్పందన. వైద్యవిద్యనభ్యసించిన డా?స్పందన పట్టణాల్లోని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉన్నతస్థాయిలో వైద్యురాలిగా సేవలందించే అవకాశం వచ్చినా, వాటన్నింటిని వదులుకుని ఏజన్సీ ప్రాంతంలో పురిటి నొప్పులతో ఎవరూ మృత్యువాత పడకూడదనే ఆలోచనతో భద్రాచలంలో 'జీవన్ హాస్పిటల్'ను నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. ఎంతో మంది మహిళలకు పురుడు పోసి వేల కుటుంబాల్లో చిరునవ్వులను, ఆనందాల్ని నింపారనడంలో అతిశయోక్తి లేదు. మా ఇంట్లో ఎన్నో ఆనందాల్ని, సంతోషాలను నింపిన 'కాన్పుల కల్పవల్లి' డా.స్పందన అని ఆమె వద్ద వైద్యం పొందిన పలువురు మహిళలు కొనియాడటం గమనార్హం. సాధారణ కాన్పులకే అధిక ప్రాధాన్యతనిచ్చే డా?స్పందన... జీవన్ హాస్పిటల్లో చేరితే తల్లి, పిల్ల క్షేమమనే నమ్మకాన్ని ఈ ప్రాంత ప్రజల్లో పొందగలిగారు.బాలరాముడి ప్రతిష్ఠ రోజు 14 మందికి పురుడు...అయోధ్యలో బాలరాముడు కొలువుదీరిన ముహూర్తాన అనగా తేది. 22.01.2024న బిడ్డకు జన్మనివ్వాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. దైవ సంకల్పమే అన్న విధంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన



భద్రాచలంలోని జీవన్ హాస్పటల్లో డా? స్పందన చేతుల మీదుగా ఆ ఒక్కరోజే 14 మంది పురుడు పోసుకోవడం విశేషం. డా?స్పందన భర్త కృష్ణ ప్రసాద్ సైతం ప్రభుత్వ వైద్యుడిగా భద్రాచలంలోనే విధులు నిర్వహిస్తున్నారు. తండ్రి. చల్లగుల్ల నాగేశ్వరరావు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సుపరిచితులు... సేవా తత్పరులు. టిఎన్జీవోస్ తరపున ఎంతో మంది ఉద్యోగులు, కార్మికులకు తన సేవలందించారు. కాగా డా?స్పందన మున్ముందు ఏజన్సీ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందించి ఇంకా మరెన్నో కుటుంబాల్లో వెలుగులు, ఆనందాల్ని నింపాలని ఏజన్సీ ప్రాంత ప్రజలు, ఆమె వద్ద వైద్యం పొందిన పలువురు ఆకాంక్షిస్తున్నారు.




## అడవిలో నిప్పు పడకుండా ముందు జాగ్రత్త పడుతున్న ఫారెస్ట్ అధికారులు

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం

ఫిబ్రవరి 28 శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలోని గల మంచిర్యాల టు ఆదిలాబాద్ వెళ్లే రహదారి ప్రక్కన ఫారెస్ట్ అధికారులు అడవిలో నిప్పు పడకుండా ముందు జాగ్రత్తగా ఫైర్ లైన్ తీసి అడవికి నిప్పంటకుండా కాపాడుతున్నామని వారు చెప్పారు అదేవిధంగా ఫైర్ లైన్ తీస్తామని అడవికి నిప్పు పడడం వలన అడవిలో ఉండే ఎన్నో జీవులకు ప్రాణా హాని జరిగే సమస్యలు ఉన్నందున వాటిని కాపాడే దృశ్య చర్య ముందు జాగ్రత్త లు తీసుకొని బేస్ క్యాంప్ వాచర్లతో ఫైర్లను తీసి తగలబెట్టడం జరుగుతుందని వారు చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో చింత గూడ ఇంచార్జ్ ఏ బి ఓ మరియు బేస్ క్యాంప్ వాచర్లు జై నేని పోశం కురుసంగా శ్రీను పోష గౌడ్ మరియు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు



## అంజిలప్పలా కుటుంబాలను పరామర్శించి.కొడంగల్ తాలూకా అంబేద్కర్ ప్రజాసంఘాల అధ్యక్షులు యు రమేష్ బాబు.

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 28 జనసముద్రం న్యూస్.

ఈరోజు కొడంగల్ మండలం ఇందనూరు గ్రామంలో గత నెల 19 తారీఖు నాడు బిసి ముదిరాజ్ ఆశగారి రాజు ఆశగారి అంజయ్య లతో చిన్న గొడవకే అన్యాయంగా నెల రోజులు జైలు పాలై నిన్ననే బెయిల్ పై వచ్చిన దళిత బాధితులు కరే కృష్ణప్ప పెద్దింటి కృష్ణ పెద్దింటి పెద్ద కిష్టప్ప పెద్దింటి అంజిలప్పలా కుటుంబాలను పరామర్శించి వాళ్లకు ధైర్యంగా ఉండాలని చెప్పిన . ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ కె దస్తప్ప కొడంగల్ తాలూకా అంబేద్కర్ ప్రజాసంఘాల అధ్యక్షులు యు రమేష్ బాబు సి వెంకట్ అశోక్ పాల్గొన్నారు.



## యూపీఎస్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే సైన్స్ ఫెయిర్ పాల్గొన్న టిఆర్ఎస్ జిల్లా నాయకులు రాక్యల శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

యాదాద్రి జిల్లా భువనగిరి మండల పరిధిలో తాజ్ పూర్ గ్రామంలోయుపిఎస్ స్కూల్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. వల్ల వారిలో వున్న నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చు అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ విజ్ఞాన సైన్స్ దినోత్సవం ప్రదర్శన.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ౹ జాతీయ విజ్ఞాన సైన్స్ డే న్యూ డేమేషన్ హై స్కూల్లోవైజ్ఞానిక ప్రదర్శనలతో కార్యక్రమంలోవారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ప్రయో జనం చేకూరుతుందని పాఠశాల ముఖ్య కార్యదర్శకురాలు సుచిత్ర పులిమామిడి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 28న శుక్రవారం న్యూ డైమెన్షన్ హైస్కూల్లో చాలా ఘనంగా జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవ ప్రదర్శనలు మరియు గణిత శాస్త్ర ప్రదర్శనలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి సువాలి ఎస్టేట్ వ్యవస్థాపకులు సుభాష్ రెడ్డి పులిమామిడి , పాఠశాల ముఖ్య కార్యదర్శకురాలు సుచిత్ర రెడ్డి పులిమామిడి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత రెడ్డి గారు మరియు ఉప ప్రధానోపాధ్యాయురాలు రూపాలి సందర్శించారు. వీరితోపాటు ఈ కార్యక్రమానికి విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.సమాజం కోసం విజ్ఞాన శాస్త్రం సాంకేతికత అనే అంశాలతో కూడిన ప్రాజెక్టులను మరియు విద్యార్థులను ప్రశంసించారు.





## హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ కృష్ణ నాయక్ ను సేవలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు


జనసముద్రం ఫిబ్రవరి 29 హుజూర్నగర్ నియోజకవర్గం హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ భూక్యా కృష్ణ నాయక్ ను ఘనంగా సన్మానించిన సేవాలాల్ ఉత్సవ కమిటీ. హుజూర్నగర్ లో సేవాలాల్ జయంతి కార్యక్రమానికి హాజరైన హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ భూక్యా కృష్ణ నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ ఆలోచన విధానాలకు అనుగుణంగా గిరిజన ప్రజలు నడుచుకోవాలని, గిరిజన ప్రజలు ఐక్యతతో ఉండాలని కోరారు. సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ కన్వీనర్ తులసిరామ్ నాయక్, భూక్యా మంజు నాయక్, గోపాల్ నాయక్, మోతిలాల్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, నవీన్ నాయక్, అడ్వకేట్ బాలాజీ నాయక్, సుమన్ రూపవత్ కొండల్ నాయక్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు సభ్యులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు



## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శాంతి పూజ,హెూమం



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.28)
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలోని పాత స్మశాన వాటికలో గోరీలను కూల్చడం,వలన గ్రామానికి ఎలాంటి దోషం లేకుండా ఉండాలి అని గ్రామ పెద్దలు మరియు మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు మరియు గ్రామ ప్రజలు,గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శాంతి పూజ చేయించడం జరిగింది.గ్రామ ప్రజలు అందరూ బాగుండాలని గ్రామంలో హెూ మం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు జనగాం పాండు,నల్ల మాస సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి రాసాల మల్లేశం,మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పుట్ట వీరేశం యాదవ్,దేవాదాయ కమిటీ చైర్మన్ రత్తపురం శ్రీనివాస్,వల్లపు సతీష్ యాదవ్,ఏడు మేకల మహేష్,జనగాం మహేష్,రాసాల శేఖర్,జక్కుల ఉప్పలయ్య,కొల్లోజీ వెంకటాచారి,రాచకొండ పాండు,రత్నపురంపురుషోత్తం,రాసాలశరత్,రత్నపురం బాలకృష్ణ,రసాల వీరయ్య, పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్ర

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.28)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో "అఖండ జ్యోతి యాత్ర"లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ గౌడ్,బండారి ఆగమయ్య గౌడ్,పొట్టోల శ్యామ్ గౌడ్,ఎర్రం మనోహర్,లింగారెడ్డి,సోమ ముత్యాలు,సోమ నరసింహ, వీరేశం,లాలయ్య,సోమ గోపాల్,బెండ ప్రవీణ్,ఉప్పలయ్య,రాగిర్ శ్యామ్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉప్పలంచి శ్రీకాంత్,కాసుల సాయి,కాసుల రఘునందన్ గౌడ్,రవి, జంగయ్య, మహేష్,నరసింహారెడ్డి,రమేష్,కట్ట ప్రభాకర్,పట్టణ ప్రముఖులు ,పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రీ చికెన్ మేళా.. ఎగబడిన జనం

### పది నిమిషాల్లోనే 250 కిలోల చికెన్ ఫ్రై,25 వందల బాయిల్డ్ ఎగ్స్ ఖతం

### -మేళాలో పాల్గొన్న పట్టణ ప్రముఖులు




యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.28)
జనసముద్రం న్యూస్ భువనగిరి టౌన్:-తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ భయం కొనసాగుతున్న విషయం తెలిసిందే.దీంతో చికెన్,గుడ్లు కొనేవారు కరువై,మార్కెట్లు వెలవెల బోతున్నాయి.ఈ క్రమంలో జనాల్లో బర్డ్ ఫ్లూ భయాన్ని పోగొట్టేందుకు వెంకాబ్ వారి సహకారంతో బాబా చికెన్



సెంటర్ ఆధ్వర్యంలో చికెన్ వ్యాపారులు కలిసి భువనగిరి పట్టణంలో పాత బస్టాండ్ లో చికెన్ సెంటర్ల యజమానులు ఫ్రీ చికెన్ మేళా నిర్వహించారు.జనాలకు చికెన్ ఫ్రై,ఉడికించిన గుడ్లను ఉచితంగా పంచారు.దీంతో జనాలు ఒక్కసారిగా ఎగబడ్డారు.దాదాపు 250కిలోల చికెన్ ఫ్రై,25వందల బాయిల్డ్ ఎగ్స్ కేవలం 10 నిముషాల్లోనే అయి పోయాయి.అనంతరం పట్టణ ప్రముఖులు చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడుతూ చికెన్,గుడ్లు బాగా ఉడికించి తినడం వలన బర్డ్ ఫ్లూరాదని,జనాలు భయపడాల్సిన పనిలేదని అహగాహన కల్పించారు. వారి ప్రయత్నాన్ని అధికారులు సైతం అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి,కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు సోమయ్య,తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ కౌన్సిలర్ లు సలావుద్దీన్,కిరణ్ ,శంకర్,జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్,మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇలియాజ్,వెంకాబ్ చికెన్ మార్కెట్ మేనేజర్ జయపాల్ రెడ్డి,దేవేందర్, షేక్ జహంగీర్,అబ్దుల్ మన్నన్,గౌస్,షానూర్,సాహెబ్,సమద్,సుజావుద్దీన్ పాల్గొన్నారు.



## ఘనంగా పచ్చల కట్ట సోమేశ్వరుని రథోత్సవం ఊరేగింపు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణం ప్రత్యేక పూజలు గావించిన ఉత్సవ మూర్తులను శుక్రవారం పచ్చల కట్ట సోమేశ్వరాలయం నుండి నల్గొండ చౌరస్తా వద్ద గల బ్రహ్మంగారి గుడి వరకు సన్నాయి మేళాలతో భక్తి జన కీర్తనలు భజనలతో ఊరేగింపు చేయడం జరిగింది ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు ప్రధాన పూజారి శ్రీ కప్పగంతుల నాగరాజు శర్మల ఆధ్వర్యంలో ఈ రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం సందర్శనార్థం ఉత్సవ మూర్తులను ఊరేగింపు చేయడం జరిగిందని నిన్న వేలాదిమంది భువనగిరి పరిసర ప్రాంత ప్రజల పూజలు అభిషేకాలతో తరించిన పచ్చలకట్ట సోమేశ్వరుని ఉత్సవ మూర్తులను భువనగిరి పట్టణంలో ఊరేగింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ పుట్టపాక భీష్మ భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్ భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ బ ఈరపాక నరసింహ చందా మహేందర్ గారు ఆలయ కమిటీ ధర్మకర్తలు బచ్చు రాజేంద్రప్రసాద్, కళ్య స్వాతి , సోమ రవీందర్ రెడ్డి, నరాల జంగయ్య, డాకూరి ప్రకాష్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం బర్రె నరేష్ మచ్చ నరసింహ కూర శివ శంకర్ కాలేరు వినోద్, కాలేరు లక్ష్మణ్, కల్య నాగరాజు నిషాంగి విజయవంతం చేయడం జరిగింది.



## ఎస్టీ లో వర్గీకరణ చేయాల్సిందే తుడుం దెబ్బ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఫిబ్రవరి 28 గంగారం మండల కేంద్రములో ఆదివాసీ హక్కులు పోరాట సమితి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య .రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ లు పాల్గొని మాట్లాడారు.మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకటరత్నం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్టీలలో లంబాడీలను కలపడం వల్ల ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆదివాసీలకు చెందస్లిన లబ్ధి చెందడం లేదని రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ ఉపాధి పరంగా ఆదివాసీలు పూర్తిగా నష్టపోవడం జరుగుతుందని అన్నారు.అందుకే ఎస్టిలలో వర్గీకరణ చేస్తే ఆదివాసీలకు సమగ్ర న్యాయం జరుగుతుందని.ప్రపంచ ఆదివాసీ మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఎటురునాగరం మండల కేంద్రలో మార్చి 8న ఆదివాసీ మహిళా సంఘం మహా సభలను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు ఆదివాసీ ప్రజలు ఉద్యోగులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తుడం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్కా యాదగిరి జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకటరత్నం చీమల శివకుమార్ గంగారం కొతగూడ గూడూరు బయ్యారం గార్ల మహబూబాబాద్ కేశముద్రం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే జారే

జనసముద్రంన్యూస్.హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి స్వగృహము నందు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన సమస్యలను వివరించి అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా వినతి పత్రం అందించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వారి నివాసంలో స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగ నిర్మాణశిల్పి భారతదేశ మొదటి రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలను అభిషేకించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## ఆ ఇళ్లను కూల్చబోం: హైడ్రా రంగనాథ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి కూకట్పల్లి పరిధిలో నల్లచెరువు వద్ద ఆ ఇళ్లను కూల్చబోం: హైడ్రా రంగనాథ్ హైదరాబాద్‌లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్ల చెరువు, ఖుర్ముఖ్ ఉద్దీన్ దౌలా చెరువులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం పరిశీలించారు. చెరువుల బఫర్ జోన్లలో ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం టి డి ఆర్ కింద సహాయం అందిస్తుందని చెప్పారు. ఇప్పటికే నివాసాలున్న ఇళ్లను కూల్చబోమన్నారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, సుందరీకరణ పనుల్లో ఎక్కడా నివాసాలను తొలగించమని స్పష్టం చేశారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.28)
జనసముద్రం న్యూస్ ఆలేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు.మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి ,విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టరు ఎం.హనుమంతరావు.



## అఖిలపక్ష జర్నలిస్టుల పోరం సమావేశం పాల్గొన్న బీబీనగర్ మండలం టిఎంజెఎఫ్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.28)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ రాష్ట్ర మాదిగ జర్నలిస్టు ఫోరం టిఎంజెఎఫ్ బూర్గుల నాగేందర్ మాదిగ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులో సాధికారత భవన్ అఖిలపక్ష జర్నలిస్టుల ఫోరం సమావేశంలో పాల్గొన్న బీబీనగర్ మండల టీఎంజెఎఫ్ అధ్యక్షులు మంచాల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు బక్కన నరసింహ,కోశాధికారి మూర్తిగల శివకృష్ణ ,పోచంపల్లి జనరల్ సెక్రెటరీ మీసాల సైదులు.



## మార్చి 6న తెలంగాణ కేబినెట్ భేటీ

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి
తెలంగాణ కేబినెట్ భేటీ మార్చి ఆరవ తేదీనతెలంగాణ కేబినెట్ మార్చి 6న భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం కాబోతున్న మంత్రివర్గం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహణ, బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంపై నిర్ణయం తీసుకునున్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త రేషన్ కార్డుల పంపిణీ, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ డెసిషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు కే పి హెచ్ బి పార్కులను సందర్శించారు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డివిజన్లోని వివిధ ప్రాంతాల్లో పార్కులను శుక్రవారం నాడు పరిశీలించారు.. ఇదే సందర్భంలో మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాలు గల పార్కులో జిహెచ్ఎంసి వారు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు... అలాగే 5వ ఫేస్ లోని ట్రయాంగిల్ పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలని తెలిపారు...మరియు 4వ ఫేస్, ఫస్ట్ బస్టాప్ వద్దగల థీమ్ పార్కును మరియు బస్తీ దవాఖాన ముందుగల పెద్ద పార్కును కూడా పరిశీలించి పెండింగ్ పనులు ఏమన్నా ఉంటే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ఇదే సందర్భంగా గత 10ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని నేడు కనీసం వాకర్స్ పార్కుల్లోకి వాకింగ్ కి వెళ్లాలన్న డబ్బులు వసూలు చేయడం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు... ఆనాడు ప్రజలకు ఉపయోగపడతాయని సదుద్దేశంతో ఎన్నో పార్కులను, ఇండోర్ షటిల్ కోర్టులను ఆనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో నిర్మించుకున్నామని.. ఇప్పుడు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగడం లేదని తెలిపారు... ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, అధికారులు.. ఈఈ శ్రీనివాస్, డి ఈ శంకర్, ఏ ఈ సాయి ప్రసాద్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి.. వెంకటేష్ గౌడ్, యు బి డి అధికారులు డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం, మేనేజర్ విజయ రాణి, సమత, కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## మట్టి రోడ్డును తలపిస్తున్న రామాలయం గుడి ముందు ఉన్న సి సి రోడ్డు







ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

జన్నారం మండలంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రామాలయం ఎదురుగా ఉన్న సిసి రోడ్డు తీవ్రంగా దెబ్బతింది ఎన్నో సంవత్సరాల క్రితం చేసినటువంటి ఈ రోడ్డును మళ్ళీ మరమ్మత్తులతో సంపూర్ణంగా సిసి రోడ్డు వేసి రామాలయానికి వచ్చే భక్తులకు రామ్ నగర్ కు వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఈ దారి అక్క పెల్లి కూడా కిష్టాపూర్ వరకు వెళ్లే దారిని ఆనుకొని ఉండడంతో ఎక్కువ వాహనదారులు వెళ్లడంతో ఈవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు పేర్కొన్నారు. రోడ్డును మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి సిసి రోడ్డుగా నిర్మించాలని ఎలాంటి గుంతలు ఉండకుండా చేయాలని కోరారు భక్తులకు గాని ప్రజలకు గాని ఇబ్బంది కలగకుండా చూడాలని.తక్షణమే పాలకులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు పై ఉన్న గుంతలు పూడ్చి సంపూర్ణ సిసి రోడ్డు వేయాలని కోరుతున్నట్లు మండల భక్తులు ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



## తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ ని కలిసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.28) జనసముద్రం న్యూస్ మేడ్చల్:–టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన,హైదరాబాద్లోని గాంధీ భవన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తొలిసారిగా తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.



## విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులతో పాత్ర ఎంతో కీలకం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి

గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ నందు గల వాగ్దేవి స్కూల్ లో ఏర్పాటుచేసిన "సైన్స్ ఫెయిర్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లలు నూతన ఆవిష్కరణలు చేసే విధంగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారుఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్,జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వార్డు సభ్యులు మక్సూద్, అజయ్ ప్రసాద్, నాయకులు తారా సింగ్, చిన్నా చౌదరి, ఆసిఫ్, జునైద్, ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్ పేరిట దోపిడీ ప్రైవేట్ కళాశాలల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

మహబూబబాద్ జిల్లాలోప్రైవేట్ కళాశాలల అక్రమ అడ్మిషన్ల పై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.హాల్ టికెట్ కోసం డబ్బులు వసూలు చేయడం పూర్తిగా నిలిపివేయాలి.ఇప్పటికే హాల్ టికెట్ కోసం ఫీజు కట్టిన విద్యార్థులకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలి.ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలి.అక్రమాలకు పాల్పడిన కళాశాలల అనుమతులను రద్దు చేయాలి.డీఐఈఓ వెంటనే రంగంలోకి దిగి కళాశాలలపై తనిఖీలు చేపట్టాలి.పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.హాల్ టికెట్ విద్యార్థుల దగ్గర దోపిడి కి పాల్పడుతున్న కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం ఈ సందర్భంగా పిడిఎస్సి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ దేవేందర్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టేలా కొన్ని ప్రైవేట్ కళాశాలలు వ్యవహరిస్తున్న తీరు భయానకంగా మారుతోంది. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, ఉచిత విద్య పేరుతో మోసపూరిత వ్యూహాలు రచిస్తున్న కళాశాల యాజమాన్యాలు, పరీక్ష సమయం వచ్చినప్పుడు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మండిపడ్డారు.ఫ్రీ ఎడ్యుకేషన్" పేరుతో విద్యార్థులను మోసంపదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల వద్దకు ప్రైవేట్ కళాశాల ప్రతినిధులు వెళ్లి, "ప్రభుత్వ పాఠశాలల తరహాలో ఉచిత విద్య" అందిస్తామని ఆశ చూపిస్తూ, వారి ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ఓటీపీ తీసుకుని అడ్మిషన్లు నమోదుచేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా, ప్రభుత్వ రీయింబర్స్‌మెంట్ పొందేందుకు కళాశాలలు మార్గం సుగమం చేసుకుంటున్నాయి. అయితే, అసలు ఆట మొదలయ్యేది పరీక్ష సమయం దగ్గరపడిన తర్వాతే. అప్పటివరకు ఉచిత విద్య ఇచ్చినట్లు నటించిన కళాశాల యాజమాన్యాలు, పరీక్ష సమయానికి హాల్ టికెట్ ఫీజు చెల్లించాలని ఒత్తిడి మొదలు పెడతాయి. "మీరు ఫీజు కట్టకపోతే హాల్ టికెట్ రాదు", "ఫీజు కడితేనే మీకు హాల్ టికెట్ అందజేస్తాం" అంటూ బెదిరింపులకు దిగుతాయి. దీనివల్ల పేద విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. హాల్ టికెట్ పేరిట అక్రమ దోపిడీ %–% విద్యార్థుల హక్కులకు ముప్పుఈ అక్రమాలను ఖండించిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, "విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ప్రైవేట్ కళాశాల యజమానులు అక్రమంగా డబ్బులు




వసూలు చేస్తున్న తీరు తీవ్రంగా ఖండించదగినది. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా వ్యవహరిస్తున్న ఈ దోపిడీని తక్షణమే అరికట్టాలి" అని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కళాశాలల అక్రమాలపై తక్షణమే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, విద్యా శాఖ కార్యాలయాల ముట్టడి సహా తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థుల తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం %–% ప్రభుత్వమే ముందుకు రావాలి!ప్రభుత్వం ఈ అంశాన్ని తక్షణమే ప్రాధాన్యతగా తీసుకుని, ప్రైవేట్ కళాశాలల అక్రమాలను అరికట్టేందుకు కఠిన చట్టాలను అమలు చేయాలి. విద్య అనేది లాభాల కోసం చేయాల్సిన వ్యాపారం కాదు, ఇది ప్రాథమిక హక్కు! విద్యార్థుల హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. తక్షణమే విద్యార్థుల దగ్గర తీసుకున్న డబ్బులను విద్యార్థులకు ఇప్పించాలి డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎటువంటి భయభ్రాంతులకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. ఎగ్జామ్ సెంటర్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.

# ప్రధానోపాధ్యాయునిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఉపాధ్యాయులపై దాడి సమాజంలో విలువల పతనానికి నిదర్శనం

### -రాచకొండ ఉపేందర్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

మహబూబాబాద్ జిల్లాలోఉపాధ్యాయులపై అకారణంగా జరుగుతున్న దాడులు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడికి మధ్యాహ్న భోజన సమయంలో బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకమైనదని అన్నారు. నేటి సమాజంలో విలువలు నానాటికి దిగజారిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులపై దాడి చేయడం వల్ల విద్యార్థుల ముందు ఉపాధ్యాయులకు విలువ లేకుండా పోతుందని వారు చెప్పే మాటలు విద్యార్థులు పట్టించుకోరని అన్నారు. దీనివల్ల అంతిమంగా విద్యార్థులు నష్టపోతారని సమాజంలో నైతిక విలువలు ఇంకా దిగజారిపోతాయని అన్నారు. ఏ ఉపాధ్యాయుడు విద్యార్థులను కావాలని దండించడం గాని, దూషించడం కానీ చేరని వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి కొన్నిసార్లు మందలిస్తారని తప్పు చేసినప్పుడు కూడా ఏమి



పట్టించుకోకపోతే విద్యార్థుల్లో క్రమశిక్షణ ఎలా పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా దాడులు చేయడం వల్ల ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేస్తారని ప్రశ్నించారు. గత నెలలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై మతోన్మాద వ్యక్తులు కావాలని చేసిన దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరంగా కేసులు పెట్టి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ బద్రు, పి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, జి పవన్ రాజ్, బి శ్రీదేవి, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దే శృతి పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్ధికసాయం దొడ్ల వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బ్లాక్ నెంబర్ 30 లో నివసించే సత్యనారాయణ(89) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/– రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సిహెచ్ భాస్కర్, సంగమేష్, రవీందర్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



## గాదె రుక్మ రెడ్డి మెమోరియల్ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

మహబూబాబాద్ జిల్లా గాదె రుక్మ రెడ్డి మెమోరియల్ హైస్కూల్లో లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్లో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు వినూతనమైన సైన్స్ ప్రాజెక్టు మరియు ప్లాస్టిక్ డ్రగ్ నిషేధంపై వినూతనమైన పద్ధతిలో ఫ్లకార్డ్స్ తో ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్స్ వీణ గోపికృష్ణ , రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ మానవ మనుగడలో సైన్స్ ప్రాముఖ్యత ఎంతో గొప్పదని సైన్స్ లేనిదే మానవ మనగడలేదని ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశం ఎంతోమంది సైన్స్ సిస్టం తయారు చేయాలని ప్రస్తుతం మన దేశం సైన్స్ రంగంలో దూసుకుపోతుందని ప్రతి ఒక్కరూ చదువుతోపాటు సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి ప్రసాద్ రఘు ఉపేందర్ సురేందర్అర్పిత ఉమామ తేజస్విని స్వర్ణ విద్యాధరి నిర్మల సరస్వతి పూజిత నవ్య మమత చైతన్య అశోక్ తదితరులు పాల్గొన్నారు



## కస్తూర్బా హాస్టల్ లో తనిఖీలు

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 28 మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా హాస్టల్ ను అదనం కలెక్టర్ నాగేష్ తనిఖీ చేశారు. హాస్టల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. మేను ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఆయన వెంట తాసిల్దార్ అబ్దుల్ మన్నన్ ఉన్నారు.



## రావినూతల ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28:– శుక్రవారం రాయినూతల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించినరు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి పుల్లయ్య సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరరావు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు వి ప్రమీల, ఐ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రేమహబూబాబాద్ లోని గితుంజలి హై స్కూల్, జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని గొప్పగా జరుపుకున్నారు.

మహేబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

మహబూబాబాద్ జిల్లా గీతాంజలి హై స్కూల్ లో విద్యార్థులలో గొప్ప ఉత్సాహం మరియు ఉత్సాహం మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.విద్యార్థులు తమ వినూత్న నైపుణ్యాలను వివిధ ప్రాజెక్ట్ రచనల ద్వారా ప్రదర్శించారు, రోజువారీ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో నృత్యం, నాటకం, పాటలు మరియు సైన్స్ ప్రయోగాలతో సహా పలు కార్యకలాపాలు కూడా ఉన్నాయి.పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ విద్యార్థులను ఆశీర్వదించారు మరియు సైన్స్ పట్ల తమ అభిరుచిని కొనసాగించమని వారిని ప్రోత్సహించారుఈ కార్యక్రమానికి గొప్ప ఉత్సాహం మరియు ఉత్సాహంతో పాల్గొన్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది, మరియు పాఠశాల నిర్వహణ పాల్గొనే వారందరికీ మరియు నిర్వాహకులందరికీ కృతజ్ఞతలు తెలిపింది కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రావు మమత వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

## బాల్య వివాహాలు అరికట్టడమే ధ్యేయం

### సూపర్వైజర్,డి,అనితా కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న

మహుబుబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28



మహేబూబాబాద్ జిల్లాలో బాల్యవివాహాలు లేని భారతదేశాన్ని బాల కార్మికులు లేని భారతదేశాన్ని నిర్మిద్దాం మని నేరడ అంగన్వాడి సేక్టార్ మీటింగ్ చింతపల్లి గ్రామంలో కురవి మండల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న అధ్యక్షన జరిగిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా సూపర్వైజర్,డి,అనితా పాల్గొని మాట్లాడుతు జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ షేర్ ఎన్జీవో సంయుక్తంగా బాలల హక్కుల బాల్యవివాహేల నిర్మూలన పై అవగాహన చేయడం మంచి కార్యక్రమని అది మన అందరి బాధ్యత అని బాల్యవివాహేల వల్ల జరిగే నష్టాల గురించి బాల కార్మికులు లేని భారతదేశాన్ని నిర్మిద్దామని మానవ అక్రమ రవాణా బాలికలపై లైంగిక వేదింపులు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు బాలికలకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ల 1098 ,100,కాల్ చేయాలని, మాట్లాడుతు పోస్టర్ ఆవిష్కరణ కూడా చేయడంతో అందరితో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీవో కౌన్సిలర్, శ్రీలత అంగన్వాడీ టీచర్స్.శ్రీదేవి,హేమలత,రాజేశ్వరి, జ్యోతి, నాగేంద్ర రేవతి, విజయలక్ష్మీ, సుగుణ. పాల్గొన్నారు





## అడ్డగోలుగా దోచుకుంటున్నా ఆర్టీవో అధికారులు

**ఛాయిస్ నెంబర్ రాసినందుకు ఆరు వందలు..**

**నిదానమే ప్రధానమని రాసినందుకు 200/-..**

**ఉచిత స్టిక్కర్ల పై 600/- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వైనం..**

**అయోమయంలో వాహన చోదకులు...**

మహబూబాబాద్.. జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

మహబూబాబాద్ జిల్లా కేంద్రం ఆర్టిఏ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా నూతన వాహనాలకు స్టిక్కరింగ్, నేమ్స్ మరియు ఛాయిస్ నెంబర్ రాసినందుకు ఇతరత్రా విషయాల్లో అక్రమా వసూళ్లకు పాల్పడుతున్నారని నిబంధనకు విరుద్ధంగా ఆర్టిఏ అధికారులు అండదండలతోనే వాహనచోదకుల దగ్గర నుండి తీవ్రమైన వసూళ్లకు, పాల్పడుతున్నారని వాహన చోదకులు వాపోతున్నారు. నూతనంగా కొనుగోలు చేసిన వాహనానికి నిదానమే ప్రధానం అనే స్టిక్కరింగ్ కు 600 రూపాయలు, వాహనం వెనకాల నిదానమే ప్రధానమని రాసినందుకు 200 రూపాయలు, ట్రాక్టర్ కి ఛాయిస్ నెంబర్ రాసినందుకు 600 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నానని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు ఎందుకు విరిద్ధంగా చేస్తున్నానరని వాహన చోదకులు ప్రశ్నించగా నీ ఇష్టం ఉంటే చేయించుకో లేకపోతే లేదు ఈ డబ్బులలో మాకే కాదు ప్రతి ఒక్కరికి వాటా పోతుందని, అధికారుల ఆదేశాల ప్రకారమే వసూలు చేస్తున్నాము విచిత్ర సమాధానాలు ఇస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నిలువు దోపిడిని గుర్తించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు డిమాండ్ చేశారు...

## ఆటో డ్రైవర్ కొండ నాగన్నకు అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

**వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేత**

**పేదలకు అపన్నహస్తం అందించే నాయకుడు చిలువేరు సమ్మన్న**

**కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండ నాగన్న ఇటీవల రెండు కిడ్నీలు దెబ్బతిని కంటి చూపు మందగించడం తో ఆరు నెలల నుండి పూర్తిగా నారోగ్యానికి గురై రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయించుకుంటున్న విషయం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ వారికి తెలియజేయగా వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి నాగన్నను పరామర్శించారు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు చెలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని శరవాణిలో వైద్యులతో మాట్లాడి వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని విధాల మా సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించి ఒకవేళ అవసరమైతే స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, అతని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు




అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్,నర్రా అశోక్ వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య, ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు,మాలి మురళి,కొండ శీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత శారీరకంగా దృఢంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

**జన సముద్రం ఫిబ్రవరి 28 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలంలోశ్యామ్ ఫిట్నెస్ జిమ్.ని ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ యువత శారీరకంగాదృఢంగా ఉండేందుకు ఖచ్చితంగా ప్రతిరోజు వ్యాయామం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్యామ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో శారీరక ఫిట్నెస్ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం పెరుగుతుందని ఆహారపు అలవాట్లు కూడా మారతాయని ఆయన అభిప్రాయపడ్డారు. మనం తినే ఆహారం జ%శీ%క్ ఫుడ్ తో పాటు శారీరక శ్రమ లేని ఫలితంగా ఎక్కువ మందిలో ఊబకాయం బీపీ షుగర్ మొదలగునవి వస్తున్నాయని వాటి నినియంత్రించాలంటే కచ్చితంగా శారీరక వ్యాయామం అందరికీ ముఖ్యంగా యువతకు అవసరమని స్పష్టం చేశారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ఉదయం సాయంత్రం వ్యాయామానికి కనీసం ఒక గంట సమయ మైనా కేటాయించాలని కోరారు. ఇదే సందర్భంలో జిమ్ చేసే సందర్భంలో ఖచ్చితంగా ట్రైనర్ యొక్క సలహాలు సూచనలు



పాటించాలని కోరారు. ఈ ప్రాంత వాసులకి అందుబాటులో అధునాతనమైన ఫిట్నెస్ సెంటర్ ని ప్రారంభించినందుకు నిర్వాకుడైన శ్యామ్ ని ఎస్పి రోహిత్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ బాబు ఎస్ఐ మధు ప్రసాద్ తో పాటు స్థానిక యువత పాల్గొన్నారు.



జనసముద్రం ఫిబ్రవరి 29 హుజూర్నగర్ నియోజకవర్గం

హుజూర్ నగర్ రేసు మిల్లు కార్మికుడు దేవరు యల్లావుల సైదులు (50సం )మృతి దేహంపై పూల దండ వేసిన టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ కార్మికుడి మృతి తీరని లోటని పేర్కొన్నారు హుజూర్ నగర్ మండలం గోపాల పురం గ్రామ వాసి అయిన యలావుల సెదులు మృతి చెందడం బాధాకరం అని రోషపతి తెలిపినారు ఈకార్యక్రమంలో రెస్ మిల్లు కార్మికులుసంగ నాయకుడు గుండె పోయిన వెంకన్న కంకనాల రామయ్య నాఖరాజు వంశీ తదితరులు పాల్గొన్నారు ఇట్లు టి ఎన్ టి యు సి హుజూర్ నగర్






## చికెన్ తింటే బర్డ్ ఫ్లూ రాదు కంపెనీ ఏజీఎం జ్ఞాన శేఖర్

### ఫ్రీ చికెన్ మేళ రామ్ రెడ్డి చికెన్ సెంటర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 28)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదులాబాద్ రోడ్ లో రామిరెడ్డి చికెన్ సెంటర్ యజమాని అబ్బాస్ ఆధ్వర్యంలో ఫ్రీ చికెన్ మేళ నిర్వహించినారు.కోళ్లకు బ్లడ్ ఫ్లూ రావడంతో చికెన్ ప్రియులు పూర్తిగా చికెన్ తినడం మానుకున్నారు.పౌల్ట్రీ యజమానులు తీవ్రంగా నష్టపోయారని,ప్రజలు అపోహలు నమ్మవద్దని చికెన్ తిన్నట్లయితే ఎలాంటి బర్డ్ ఫ్లూ రాదని కంపెనీ ఏజీఎం జ్ఞాన్ కుమార్ తెలిపినారు.ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని రామిరెడ్డి చికెన్ మార్కెట్ యాజమాన్యం ఆధ్వర్యంలో చైతన్య కుమార్ రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి లు చికెన్ ఫ్రై.ఎగ్ మేళా నిర్వహించారు.3 క్వింటాళ్ల చికెన్ ఫ్రై.2000 ఉడకబెట్టిన కోడిగుడ్లు ప్రీమియం చిక్ ఫీడ్ కంపెనీ ఏజీఎం జ్ఞాన శేఖర్,మార్కెట్ మేనేజర్ స్వామీ ప్రజలకు ఉచితంగా అందజేశారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఫ్రీ చికెన్ పకోడీ గుడ్లు అందుకున్నారు దాదాపుగా 2000 మందికి ఫ్రీగా ఈ చికెన్ మేలా లో పాల్గొన్నారు అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు,బిఆర్ఎస్ నాయకులు పల్లె విజయ్ గౌడ్,ఏజ్జల రఘు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యుల ద్వారా ఎన్నికవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వండి.

### గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.



ఉభయతెలుగు రాష్ట్రాలలోత్వరలో జరగనున్న ఎమ్మెల్యేల చేఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇద్దరికీ చొప్పున బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ప్రధాన కార్యదర్శి పి.వి రమణ శర్మ, ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అధికార పార్టీలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్గంలో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లభించలేదని, గత ఎన్నికలలోపెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీకి, ఆ కూటమికి మద్దతు తెలిపారని ఏపీ శాసనసభ ఎన్నికలలో బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వలేకపోయిన తెలుగుదేశం కనీసంఇద్ద రు బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని బ్రాహ్మణ నేతలు కోరారు.బ్రాహ్మణ శ్రేయోభిలాషి అయిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణలో ఇద్దరు బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కి, టెక్నాలజీ,ఇన్ఫర్మేషన్ మినిస్టర్ శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. వివేకరుల సమావేశంలో కాకరాల. శ్రీనివాస్ శర్మ, బి రామాచార్యులు, ఆర్. వి, శ్రీనివాస్ శర్మ, కె. రఘు రామా చార్యులు, కంజర్ల ,జగన్, కాదంబరి. కృష్ణ శర్మ, ఎస్. శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్ర

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.28) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్రకు స్వాగతం పలికిన అవుషాపూర్ మాజీ ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య యాదవ్,నాయకులు సంకూరి నాగరాజు,కొలిచెలిమ శ్యామ్,ముద్దం లక్ష్మణ్ యాదవ్,కొలిచెలిమ వీరేష్,కొలిచెలిమ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మనమయ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్షులుగా చిలుకునూరి రామస్వామి**

**ఉపాధ్యక్షులుగా గోవులకొండ మహేష్**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

తేది28.02.2025 శుక్రవారం నాడు చొప్పదండి పట్టణంలో మనమయ సంఘము ఆద్వర్యంలో జరిగిన కుల సంఘంలో అధ్యక్ష ఎన్నిక సందర్భంగా సభ్యుల ఆద్వర్యంలో మనమయ సంఘం అధ్యక్షులుగా చిలుకునూరి రామస్వామి మరియు ఉపాధ్యక్షులుగా గోవులకొండ మహేష్ ఏకగ్రీవంగా కుల పెద్దమనుషులు ఎన్నుకోవడం జరిగింది. కుల సంఘంను అభివృద్ధి చేస్తామని ఎన్నిక కాబడిన వారు తెలుపడం జరిగినది

# నేటి నుండి ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్



అమడగూరు,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 28: అమడగూరు మండలం స్థానిక శీతిరెడ్డి పల్లెలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నేటి నుండి 15 వ తేది వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పూర్తి ఏర్పాట్లు చేశామని కళాశాల ప్రభాకర్ తెలియజేశారు.శుక్రవారం ప్రభుత్వ కళాశాల తో పాటు,మోడల్ స్కూల్,కస్తూరిబాయి స్కూల్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం 186 మంది,ద్వితీయ సంవత్సరం 117 మంది పరీక్షలు రాయ నున్నారు.
ఈ పరీక్షలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మినరల్ వాటర్,బెంచ్ లు,సిసి కెమెరాలు,లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేశాము.పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.విద్యార్థులు ఒక అర్ధ గంట ముందే పరీక్ష కేంద్రం లో తప్పని సరిగా ఉండాలి. పరీక్ష కేంద్రం దగ్గర నుండి స్థానిక చౌడేశ్వరి దేవాలయం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ద్విచక్ర వాహన దారులు ఆ ప్రాంతంలో వేగంగా వెళ్ళరాదు.విద్యార్థులు ఎటువంటి అందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి,ఆల్ ది బెస్ట్ అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ సార్ తెలిపారు. పరీక్షల నిర్వహణ కు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ ను చిఫ్ సూపరిండేట్ గా,డిపార్ట్మెంట్ అధికారిగా కదిరి బాలికల కళాశాల అధ్యాపకులు ఎం.ఎస్.ప్రశాంత్ ని నియమించారన్నారు.

# సెయింట్ థామస్ స్కూల్ ల్లో సర్ సివి రామన్ జయంతి వేడుకలు






కదిరి,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 28:- శుక్రవారం సర్ సివి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు స్కూల్ సర్ సివి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన జేవి రమణ,ఎస్ టీ ఎస్ ఎన్ డిగ్రీ కాలేజ్ కెమిస్ట్రీ లెక్చరర్,ప్రిన్సిపల్ షబ్బీర్,వైస్ ప్రిన్సిపల్ రాణి సైన్స్ ఫారెస్ట్ ప్రాజెక్టు విద్యార్థులు తయారు చేసినటువంటి కిడ్నీ,గోబ్లెలు వామింగ్,లైటింగ్ కండక్టర్, సోర్స్ అఫ్ వాటర్,పార్ట్స్ అఫ్ ఫ్లవర్,వాటర్ డిస్పెన్సర్, డ్రైపిరిగేపియన్,క్లిమిపే చేంజ్, హ్యూమన్ హార్ట్,ఐ స్ ర ఓ, ఆఫరస్టేషన్,సీసన్స్,వర్కింగ్ అఫ్ లంగ్స్,గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆయన 1888 నవంబరు 7న తిరువానైకోయిల్ లో జన్మించారు. 1970 నవంబరు 21న మరణించారు.కాంతి ఒక పారదర్శక పదార్థం గుండా వెళుతున్నప్పుడు, విక్షేపం చెందిన కొన్ని కాంతి తరంగ దైర్ఘ్యంలో మారుతుందని ఆయన కనుగొన్నారు.ఈ దృగ్విషయాన్ని రామన్ స్కాటరింగ్ అని పిలుస్తారు.1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది.
ఆయన రచనలు కొత్త తరాల శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో సెయింట్ థామస్ ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ రాణి,ఇన్చార్జి సాంబ,సుదర్శన్,పి ఈ టీ జగదీశ్,కరాటే మాస్టర్ షేక్షావలీ,సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెచ్ ఆర్సీ పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా వెంకటేశ్వర్లు నాయక్ నియామకం



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28, పల్నాడు జిల్లా.
హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ ను న్యూఢిల్లీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జనవరి 2027 వరకు నియమించటం జరిగింది.

# టెన్త్ పరీక్షల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28, మాచర్ల.
వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని జడ్పీహెచ్ స్కూల్ నందు పదవతరగతి పరీక్షల పై విద్యార్థులకు అవగాహన సదస్సు 1.3.2025 అనగా శనివారం మధ్యాహ్నం 3గం.లకు జరుగును. ముఖ్య అతిథులుగా ఏరుకుళ్ళ రామకృష్ణ, యం.చిరంజీవి రానున్నారు. ఈ కార్యక్రమానికి మోటివేటర్ గా యం.బి.యస్. కోటేశ్వరరావు (యంఎస్సీ బి.ఇడి) వ్యవహరించనున్నారు. ప్రెసిడెంట్ గా భవనాసి రవితేజ, సెక్రటరీ గా బత్తుల వీరబ్రహ్మం, కోశాధికారి గా బచ్చు రాజ్ కుమార్, జోన్ చైర్మన్ గా ఓరుగంటి చెన్నకేశవరావు (రిపోర్టర్) వ్యవహరించనున్నారు.

# అంబరాన్ని అంటేలా అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ జె కె నరేంద్ర కుమార్ తొలి పలుకులతో ప్రారంభించి భవిష్యత్తును రూపొందించడంలో శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సైన్స్ యొక్క ఔన్నత్యాన్ని కొనియాడారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్త మానవాళి సైన్స్ పై ఏ విధంగా ఆధారపడిందో గుర్తు చేశారు. సైన్స్ ఒక గొప్ప శక్తి అని, సైన్స్ ద్వారా ఏదైనా సాధ్యమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు జిజే మౌనిక సెకండ్ బిఎస్సి విద్యార్థులు ఎస్ స్వరూప్, జి దినేష్, జె మధుమిత లతో భారతదేశంలో మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ గ్రహీత అయిన సర్ సివి రామన్ చేసిన రామన్ ఎఫెక్ట్ ప్రయోగాన్ని ప్రయోగాత్మకంగా విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైన్స్ విభాగ అధ్యాపకులు అందరూ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించిందని, సైన్స్ విద్య మరియు పరిశోధన యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుందని మరియు స్థిరమైన సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తును రూపొందించడంలో పరిశోధన కోసం చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగ అధ్యాపకులు అందరూ అన్ని స్థాయిల్లో శాస్త్రీయ అవగాహన విద్యార్థుల్లో పెంపొందించడానికి సిద్ధంగా ఉన్నామంటూ కార్యక్రమాన్ని ముగించారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలని ఆర్ డీ ఓ కి వినతి ఐక్య విద్యార్థి సంఘుల నాయకులు.

**- మార్చ్ 3 నుండి డివిజన్ వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హాస్టల్ నిద్ర.**
**- సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం.**



కదిరి,జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28:- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలని ఆర్ డీ ఓ శర్మ కి శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘుల నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్ మరియు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు ఉపేంద్ర మాట్లాడుతూ కదిరి డివిజన్ లో బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టడం లేదని.సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. కొంతమంది వార్డెన్ లు సక్రమంగా హాస్టల్ కి వెళ్ళడం లేదు.ఒక వార్డెన్ కి రెండు మూడు హాస్టల్లో ఇంచార్జ్ ఇవ్వడం వల్ల సక్రమంగా మెను ఇంప్లిమెంట్ చేయడం లేదు వారానికి ఒకసారి కూడా హాస్టల్ కి వెళ్లకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి రెగ్యులర్ వార్డెన్ ఏర్పాటు చేయాలి అలాగే సరైన వసతులు కల్పించాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం.కదిరి ప్రాంతంలో విద్యార్థులు ఎక్కువ ఉన్న హాస్టల్స్ లో విద్యార్థులు రాత్రిపూట హాస్టల్ కి రాకుండా ఉన్న బయోమెట్రిక్ పనిచేయడం లేదని చెప్పి మ్యానువల్ అటెండెన్స్ లో హాజరు కనుపర్చడం బిల్లు పెట్టుకోవడం జరుగుతుంది.
ఇలా డబ్బులు దోచుకుంటూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారు.కాబట్టి తక్షణం సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నామన్నారు.అదేవిధంగా కొన్ని హాస్టల్ లో రాత్రి పూట చేసిన భోజనాలు మిగిలిపోవడం వల్లఅవేభోజనాలనుఉదయంపెట్టడం జరుగుతాంది. గత పది సంవత్సరాల నుండి బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ కి సొంత భవనాలు లేకపోవడం వల్ల అద్దె భవనాల్లో విద్యార్థులను ఉంచి ఇష్టానుసారంగా అద్దెను ప్రభుత్వం నుంచి వసూలు చేసి ప్రైవేటు వ్యక్తులకు ఇస్తూ ఆ డబ్బులలో వీళ్లకు వాటా ఇప్పించుకుంటున్నట్లు బయట సమాచారం కనుక ప్రభుత్వం స్పందించి సొంత భవనాలు లేనటువంటి హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పీఎస్ ఎఫ్ ఐ నాయకులు రాజేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏపీ ప్రభుత్వం: ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్.



జనసముద్రం న్యూస్
మాచర్ల, ఫిబ్రవరి 28.
శుక్రవారం రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో, ఎస్సీలకు 20వేలకోట్లకుపైగా కేటాయించి నందుకుముఖ్యమంత్రిచంద్రబాబుకు, కూటమినేతలకు కృతజ్ఞతలు తెలిపిన ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఎస్సీలకు ఒక్క రూపాయి కూడా జగన్మోహన్ రెడ్డి కేటాయించకపోగా, దళితులను దారుణంగా అవమానపరిచారని ఎద్దేవా చేశారు. కేటాయించిన బడ్జెట్ ద్వారా ఎస్సీ కుటుంబాలలో ఎస్సీ కార్పొరేషన్ అందించే లోన్ లు ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది, మరియు ఎస్సీల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందటానికి కారణమైన కూటమి నేతలకు రాష్ట్రంలో ఉన్న దళితులందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతూ, దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అలేటి జయరాజు, లూర్దు రాజు, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు వాసవి క్లబ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో శనివారం రోజు నిర్వహణ.

జనసముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 28.
10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్ష కార్యదర్శులు భవనాసి రవితేజ, బత్తుల వీరబ్రహ్మం, బచ్చు రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ప్రాంగణంలో శనివారం మోటివేటర్, సైకాలజిస్ట్ ఎంబీఎస్ కోటేశ్వరరావు పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసే విధానం,ఎక్కువ మార్కులు ఎలా సాధించాలి?, ధైర్యంగా ఉండటం ఎలా?, పరీక్షలు రాసే సమయంలో ఆందోళనకు గురికాకుండా నిబ్బరం కలిగి ధైర్యంగా ఉండే విధానంపై, ఆయనవిద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలుకోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షకీలా అధ్యక్షతన జరగనున్నట్లు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు తెలిపారు.

# టీ నర్సాపురం మండలం లో వెలగపాడు గ్రామాల్లో నాటు సారాయి సావరాలు పై ఎక్సైంజ్ వారు మెరుపు దాడి



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 28
ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం మరియు నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల టి.నరసాపురం మండలం వెలగపాడు గ్రామములో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా వెలగపాడు గ్రామములో ఊరు శివారు అటవీ పప్రాంతం లో ప్లాస్టిక్ డ్రమ్ లలో నిల్వ ఉంచిన (400) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, దానికి సంభందిత వ్యక్తి గురించి తదుపరి ప్రాథమిక దర్యాప్తు జరుగుచున్నది!
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# ఏపీలో మత్స్యకారులకు ప్రభుత్వం శుభవార్త



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28,
విజయవాడ .
ఏపీలో చేపలవేట నిషేధకాలంలో మత్స్యకారులకుఅందించేఆర్థికసాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు రెట్టింపు చేస్తున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఏపీ వార్షిక బడ్జెట్ సందర్భంగా చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మత్స్యకారులకు రూ.20వేలు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

# నలంద విద్యానికేతన్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28
నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక నలంద విద్యానికేతన్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలు అని కొనియాడారు. sir c.v. రామన్ తన ప్రతిభతో రామన్ ఎఫెక్టు ని కనుగొని,అత్యంత ప్రతిష్ఠ కరమైన నోబెల్ బహుమతిని పొందారు అని అన్నారు అలాంటి వారిలో స్వర్గీయ Dr.అబ్దుల్ కలాం,గెలీలియో,జగదీష్ చంద్రబోస్,విక్రమ్ సారభాయ్ లాంటి మరెందరో శాస్త్రవేత్తలు నూతన పోకడలు కనుగొన్నారు అని విద్యార్థులకు తెలిపారు అనంతరం సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు దాసరి ప్రమీల మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సర్ c.v రామన్ అని ఆయనకి నోబెల్ బహుమతి తో పాటు భారతదేశ అత్యున్నత పురస్కారం అయినా భారత రత్న కూడా పొందారు అనితెలిపారు విద్యార్థులు కూడా వారి మార్గంలో పయనించి వారి లాగే మరెన్నో పురస్కారాలు పొందాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలోపాఠశాలడైరెక్టర్రమణ ఉపాధ్యాయులు జగదీష్,హసీనా, వజిదా,సాయి మల్లికా,రామ కృష్ణా,రామంజుల్ రెడ్డి,amjadఖాన్,ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి,శివారెడ్డి,విజయలక్ష్మి , లక్ష్మికుమారి,సురేఖ, రాధ, రెడ్డమ్మ, షాహిన,చైతన్య మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ




జనసముద్రంన్యూస్: బిక్కవోలు, ఫిబ్రవరి:28
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శుంక్రవారం క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ద్వారా సమకూర్చబడిన పరీక్షా సామగ్రి ను అనపర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణం రాజు విధ్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ రోజు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ స్బ్వేర్ ను సందర్శించి బాల బాలికను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థినీ విద్యార్ధులు మరియు కార్యక్రమంలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు వాసు, హరి, సాయి, విశ్వేష్, సందీప్, పాల్గొనడం జరిగింది.

# చందంపేటలో సివిల్ రైట్స్ డే



జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 28 మెదక్ జిల్లా
చిన్న శంకరం పేట మండల పరిధి చందంపేటలో శుక్రవారం నిర్వహించిన సివిల్ రైట్స్ డే లో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, వ్యక్తిగతంగా కానీ, కులం పేరుతో గాని ఎవరు దూషించుకోవద్దని, సమాజంలో అందరూ సమానమైన అని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన టైలర్స్ దినోత్సవం





జనసముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 28. టైలర్స్ డే పురస్కరించుకొని శుక్రవారం రోజు, మెడికల్ హాల్ అసోసియేషన్ బిల్డింగ్ నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణ మరియు పరిసర గ్రామాలలో టైలరింగ్ వృత్తిలో గల పెద్దలను ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగుల్ మీరా, మరియు పటాన్ నాగూర్ వలి ఆధ్వర్యంలో 'పఠాన్ బుడే సాహెబ్ స్మారక జ్ఞాపికలతో " పాల్వాయి గ్రామానికి చెందిన కాకునూరి వెంకటేశ్వర్లు, న్యూ గోల్డెన్ టైలర్ వేల్పుల దానియేలు, గోపి టైలర్స్ చల్లా గోపిరెడ్డి, శిరిగిరిపాడు గ్రామానికి చెందిన కారంపూడి శివనాగిశెట్టి, లక్ష్మీ సాత్విక లేడీస్ టైలర్ బొట్ల సుజాతను రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి,సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, రోటరీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్, శివ మెడికల్స్ గోనుగుంట్ల రామ్మూర్తి, చెరుకూరి నరసింహారావు, ఇక్కుర్తి శంకర్, కోనేరు శంకర్, మారేపల్లి లక్ష్మీనారాయణ, SBIశర్మ, కాశి, ఎలమంద, కర్నాటి వాసుపోలూరి శ్రీనివాసరావు, గుండా నాగేశ్వరరావు, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, ప్రతిభా కళాశాల ప్రిన్సిపల్ మర్రి వెంకట్ నారాయణ, ఆంజనేయ శాస్త్రి, మరియు పట్టణంలోని, మరియు పరిసర గ్రామాలకు చెందిన టైలర్స్ అందరూ పాల్గొన్నారు. "ప్రతి వ్యక్తి దర్జాగా ఉండటానికి దర్జీయే కారణమని" కొనియాడారు. దర్జీలు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలపై నాయకులు దృష్టి పెట్టి వారి జీవితాలకు సరైన మార్గం చూపాలని కోరుకున్నారు. టైలరింగ్ రంగంలో వస్తున్న వివిధ నైపుణ్యాలను మరింతగా అధ్యయనం చేసి, అభివృద్ధి చెందాలని వక్తులందరూ కాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పఠాన్ నాగుల్ మీరా మరియు పఠాన్ నాగూర్ వలి లను రోటరీ క్లబ్ సభ్యులు మరియు టైలర్స్ అందరూ అభినందనలు తెలియజేశారు .

# మార్చి 16న జరుగనున్న వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28, మాచర్ల. మాచర్ల పట్టణం లో వడ్డే ఓబన్న వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరుగును కావున ఆ సందర్భం గా మాచర్ల పట్టణం లో వడ్డే ఓబన్న కమిటీ కర్ర పత్ర ఆవిష్కరణ చేయటం జరిగింది.

ఈ కార్యక్రమం లో మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడిపి సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకట రామిరెడ్డి, వడ్డే ఓబన్న విగ్రహా కమిటీ ఛైర్మన్ కొమెర అనంతరాములు,కొమెర శివ, ఓర్సు క్రాంతి,తిరుమల కొండ జమలయ్య,చల్లా హరి,ఉప్పుతోళ్ల దుర్గారావు,బత్తుల కుమార్, కొమెర



శ్రీను,బత్తులకోటి,బత్తులదుర్గారావు,దేరంగుల దాసరయ్య, వేముల బాలస్వామి పాల్గొనటం జరిగింది.

# ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కొత్త పుల్లారెడ్డి గూడెం లో జరిగిన అవేర్నెస్ ప్రోగ్రాం





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28, వెల్దుర్తి. నవోదయం టు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్దుర్తి మండలం లోని శిరిగిరిపాడు గ్రామం నందు గల నాటు సారాయి కేసుల్లోని పాత ముద్దాయిలను వెల్దుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట ఆరుగురు పాత ముద్దాయిలను బైండోవర్ చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వము చేపట్టిన నవోదయం కార్యక్రమం విజయవంతము చేయుటకు ప్రభుత్వ అధికారులు అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తామని తెలియజేయడం జరిగినది.

మరియు శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ గుంటూరు మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ గుంటూరు వారు మరియు మాచర్ల ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది తో కలిసి వెల్దుర్తి మండలంలోని కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది.

# దివ్యాంగుల ఆధ్వర్యంలో వివాహ మహోత్సవ కార్యక్రమం జరుపుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జీ ఎమ్ శేఖర్

చిలమత్తూరు,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 28:

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ 29వ వివాహ మహొత్సవ కార్యక్రమం కొడికొండచెక్‌పోస్టులోని"సమర్థనాదివ్యాంగుల"ఎడ్యుకేషనల్ సంస్థ యందు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జీ ఎమ్ శేఖర్ స్వామి మాట్లాడుతూ ఈ "సమర్థనా" అనే ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక మంది దివ్యాంగుల కు అన్ని రకాల విద్యలు నేర్పి వారికి బెంగళూరు లాంటి మహా నగరంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం అనేది చాలా గొప్ప విషయం అని,తనవంతు సహాయంగా ఏమి చేయడానికి అయినా నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని,అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే ఏ విధమైన సహాయ సహకారాలు గాని,వీరి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ స్కీమ్ లు అయినా



వచ్చే విధంగా సహాయచేస్తానని చెప్పడం జరిగింది అంతేగాక ఈ దివ్యంగుల సమక్షంలోనే జీ ఎమ్ శేఖర్ స్వామి 29 వ వివాహ మహొత్సవం వేడుకను వారితోనే కేక్ కోయించడం జరిగింది. వాళ్ళు చెప్పే మాటలు వింటూ ఇంతవరకు వివాహ వేడుకను ఎప్పుడు ఇలా చేసుకోలేదని ఖచ్చితంగా మరోసారి వచ్చి తనవంతు సహాయ సహకరం అందచేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడాబాగ్ని అమర్,బీజేపీ సీనియర్ నాయకుడు అదిమూర్తి,లేపాక్షి మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి,రాష్ట్ర ఎస్సీ మోర్చా లీడర్ స్వాతి,లేపాక్షి మండల ప్రధాన కార్యదర్శి మూర్తి,లేపాక్షి మండల యువమోర్చా అధ్యక్షుడు రాజు,శిరివరమ్ బీజేపీ మాజీ సర్పంచ్ గోపాల్,అలాగే లేపాక్షి మండల బీజేపి యువ నాయకులు సాయి,చంద్ర తో పాటు చిలమత్తూర్ బీజేపీ లీడర్ శ్రీనివాస సంస్థ ప్రతినిధులు అయినా వెంకట్,రమేష్,నరసింహ మూర్తి తో పాటు ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి కి లక్ష రూపాయల విలువ చేసే వెండి వస్తువులవితరణ :సానే సుబ్బారామయ్య

లక్కీరెడ్డిపల్లి జానసముద్రం న్యూస్ పిబ్రవరి 28 లక్కీరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన అనంతరం అనంతపురం గంగమ్మ తల్లి కి లక్ష రూపాయలు విలువ చేసే వెండి కిరీటం, శులం, హస్తము,వస్తువులను చక్రాయపేట మండలం దేవరగుట్టపల్లి మాజీ సర్పంచ్ సానే సుబ్బరామయ్య ఆయన కుమారులు సానే సురేంద్ర , సానే రాజశేఖర్,సానే రాహుల్ వితరణ చేసారు.

దేవరగుట్టపల్లి చెందిన గంగమ్మ భక్తుడు సానే సుబ్బారామయ్య ఈఓ కే శ్రీనివాసులు కు లక్ష విలువ చేసే వెండి వస్తువులు ఇచ్చినారు సానే సుబ్బారామయ్య కుటుంబనికి దేవాదాయ శాఖ నుండి అమ్మవారి పసుపు కుంకుమ ప్రసాదం ఇచ్చి శాలవా కప్పి సన్మానం చేసారు ఈకార్యక్రమంలోఆలయపూజారిచెల్లుగంగరాజు,ఆదిమూ



లపు రెడ్డి శేఖర్ గురుస్వామి వెంకటేష్, దశరథ రాయలు యనమల విశ్వనాథ్, కావాలి ఆంజనేయులు మరియు భక్తులు పాల్గొన్నారు

# శ్రీ రిషి ఈ ఎం యు పి స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం కరస్పాండెంట్ :యువరాజ



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని శ్రీ రిషి ఈ ఎం యు పి స్కూల్ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగినది భారతీయ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ సివి రామన్ స్పెక్ట్రోస్కోపి రంగంలో ఒక ప్రధాన ఆవిష్కరణ చేశాడు దీనికి రామన్ ఎఫెక్ట్ అని పేరు కూడా పెట్టారు అని ఆయన తెలియజేయడం జరిగినది దీని జ్ఞాపకార్థం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది విద్యార్థులు ఎం ఐ ఎం శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగినది ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవాలని తెలియజేయడం జరిగినది ఎం ఐ ఎం శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో చక్కగా సైన్స్ ప్రాజెక్టులు తయారుచేసి వివరించడం జరిగినదని శ్రీ రిషి స్కూల్ విద్యార్థులు ఎంతో గొప్పగా ప్రాజెక్టులు గురించి వివరించడం జరిగినదని ఆయన తెలియజేయడం జరిగినది గెలుపొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ యువరాజ మరియు ఎం ఐ ఎం శంకర్, హెచ్ ఎం దామోదరవల్లి మీదుగాచేతులమీదుగా సర్టిఫికెట్స్ మరియు బహుమతులను అందజేయడం జరిగినది సాయి వర్షక్ ఎయిర్ కూలర్ గీతాన్విత ఫోమింగ్ దిలీప్ సింహ జ్యూస్ టిన్ లైట్ తయారు చేయడం జరిగినది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మా పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలియజేయడం జరిగినది ప్రాజెక్టులు చేసినటువంటి ప్రతి విద్యార్థికి బహుమతులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు శివ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది కార్యక్రమాన్ని ఎంతో గొప్పగా జరిగినది .

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# కోటప్పకొండ తిరునాళ్ళ కు రికార్డ్ స్థాయిలో వచ్చిన ఆదాయం

## గత ఏడాది కంటే రూ14,19,945 లు అధిక ఆదాయం : ఈఓ డి.చంద్రశేఖరరావు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28, పల్నాడు జిల్లా నర్సరావుపేట.



కోటప్పకొండ అనగానే...అందరిక గుర్తొచ్చేది మహా శివరాత్రి తిరునాళ్ళు, ప్రభలు. రంగు రంగుల విద్యుత్ దీప కాంతుల్లో.. అశేష భక్త జన సందోహం మధ్య జరిగే కోటయ్య ఉత్సవాలకు ఏపీలోని భక్తులతో పాటు.. పొరుగు రాష్ట్రాల భక్తులు కూడా విచ్చేస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండ మొత్తం శివనామస్మరణతో మారుమ్రోగిపోయింది. లక్షలాది మంది భక్తుల రాకతో త్రికూట పర్వతం సందడిగా మారింది. తమ ఇష్టదైవానికి శివుడు కి మొక్కులు చెల్లించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. ఫిబ్రవరి 26న మహా శివరాత్రి సందర్భంగా.. కోటప్పకొండ తిరునాళ్లకు విచ్చేసిన భక్తులు ఆ త్రికోటేశ్వరుడిని దర్శించుకొని.. వివిధ రూపాల్లో స్వామివారికి రూ.1కోటి 77లక్షల 68వేల172లు ఆదాయాన్ని సమర్పించారు. వివిధ రకాల పూజ టిక్కెట్ల ద్వారా రూ.65,01,070 ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.38,17,395 లు అన్నదానం ఇతర స్కీముల ద్వారా 1,01,789 హుండీల కానుకల ద్వారా రూ.73,47,918లు ఆదాయం వచ్చినట్లు ఆలయయ అధికారి డి.చంద్రశేఖర్ రావు తెలిపారు.

# గొల్లపల్లి గంగమ్మ శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానానికి రాక



లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ పిబ్రవరి 28 లక్కీరెడ్డి పల్లి గొల్లపల్లి గంగమ్మ దేవారింటి ఆలయ అర్చకులైన చెల్లు గంగారాజు కుమారుడు దినేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గంగమ్మ అమ్మవారు గురువారం రాత్రి బాణాసంచా తో, మంగళవాద్యాలతో, డీజే, కోలాటలతో,వూరేగింపుగా పుగా చెక్కభజనాలతో, అంగరంగ వైభవంగా గొల్లపల్లి నుండి చోటపల్లి పల్లి మీదుగాఅనంతపురం గంగమ్మ గర్భగుడి లోకి చేరుకున్నది

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని ఆర్డీవో ఏవో కు మెమోరాండం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 28, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.




ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఏవో కి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు శుక్రవారం మెమోరాండం అందజేశారు.

ఈ సందర్భంగా పలనాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో కొన్ని ఇంటర్మీడియట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు మార్చి 1వ తేదీ నుంచి జరుగునున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

హాల్ టికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా హాల్ టికెట్లు ఇవ్వని కాలేజీల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరావు అధికారులను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దాసరి హేమంత్, ఎం హర్ష, షేక్ యాసిన్ తదితర నాయకులు ఉన్నారు.


# శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోండి సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోండి.



జనసముద్రం న్యూస్ మాచర్ల రూరల్ ఫిబ్రవరి 28. అభివృద్ధి చెందిన భారత దేశం కోసం యువత సాధికారత సాధించాలంటే, శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలి అని, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పు నూరు ప్రధానోపాధ్యాయులు ఐవి.వినాగమణి అన్నారు. సార్ .సి.వి రామన్ ఫలితం ను ప్రయోగాత్మకంగా నిరూపించిన ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటారు . విద్యార్థి దశ నుండి శాస్త్రీయ పరిశోధన ల పై ఆసక్తి పెంచుకోవాలి, దీనికోసం యువ శాస్త్రవేత్తలను తయారుచేయుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్ స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించి, విద్యార్థులలో అంతర్లీనంగా దాగివున్న శాస్త్రీయ నైపుణ్యాలను అభివృద్ధి పరుస్తున్నారు . సైన్స్ దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తల ఫోటో ప్రదర్శన, క్విజ్ , డ్రాయింగ్ పోటీలు నిర్వహించిబహుమతులను అందజేశారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలు రాజు,అప్పారావు,మధుబాబు, పెదయాసప్, రామ్మోహన్, నారాయణ, ప్రసాదరావు,డి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ విజ్ఞాన ఘని సర్ సి వి రామన్ వేడుకలు



లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28 భారతదేశ విజ్ఞాన ఘని సి వి రామన్ అని శ్రీ విద్య హైస్కూల్ డైరెక్టర్ చలసాని రత్నాకర్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ధర్మాజీగూడెం శ్రీ విద్య హైస్కూల్ నందు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ భారతదేశంలో సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదట వ్యక్తి సర్ సివి రామన్ అని అన్నారు. ఆసియా ఖండంలో సైన్సును పరిచయం చేసిన వ్యక్తి నోబెల్ బహుమతి అందుకున్న సివి రామన్ అని ప్రతి విద్యార్థి ఆయన సాధించిన ప్రగతి బాటలో నడవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ వర్క్ ను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రావు, కరస్పాండెంట్ సి ఎచ్.సాయి సునంద, సైన్స్ ఉపాధ్యాయులు శివయ్య, ఎస్ కవిత, సి ఎచ్ జయలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు